క్లుప్తంగా

హోమ్ ఓటింగ్‌లో 53 ఓట్ల వినియోగం



పెనమలూరు: పెనమలూరు నియోజకవర్గంలో నాల్గవ రోజైన ఆదివారం హోమ్ ఓటింగ్‌లో 53 ఓట్లు పోల్ అయ్యాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం 85 ఏళ్లు నిండిన వృద్ధులు, 40 శాతం పైబడిన అంగవైకల్యం చెందిన వారికి హోమ్ ఓటింగ్‌కు అనుమతి ఇచ్చారు. పెనమలూరులో మొత్తం 374 హోమ్ ఓట్లు ఉన్నాయి. ఈ నెల 2న ప్రారంభమైన ఓటింగ్‌లో మొదటి రోజు 76 ఓట్లు, 3న 112 ఓట్లు, 4న 105 ఓట్లు, ఆదివారం 53 ఓట్లు పోల్ అయ్యాయి. ఇంకా 28 హోమ్ ఓట్లు పోల్ కావాల్సి ఉందని ఏఆర్వో ప్రసాద్ తెలిపారు. సోమవారం కూడా హోమ్ ఓటింగ్ కొనసాగుతోందని చెప్పారు.

యనమలకుదురులో ప్రత్యేక పూజలు



పెనమలూరు: యనమలకుదురు గ్రామంలో వేం చేసి ఉన్న శ్రీ పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామివారి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. త్రయోదశి సందర్భంగా ప్రదోష కాలంలో శ్రీ మహానందీశ్వరస్వామి వారికి అభిషేకం చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు జీఆర్‌వీ సాగర్ ఆధ్వర్యంలో అర్చన జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఏపీ ధార్మిక పరిషత్ సభ్యుడు సంగా నరసింహారావు పాల్గొన్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

వైభవంగా సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం



హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక నూజివీడురోడ్డులోని లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఆదివారం వైభవంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు వ్రతానికి హాజరై పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ట్రస్టీ కాకాని వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కాకాని అరుణ దంపతులు సత్యనారాయణ స్వామి వ్రతం ఆచరించిన భక్తులకు ఉచితంగా పూజా సామగ్రిని అందజేశారు. ఆలయ అర్చకుడు చక్రవధానుల సీతారామాచార్యులు నేతృత్వంలో శ్రీరమా సహిత సత్యనారాయణస్వామి వ్రతాన్ని నిర్వహించారు.

పేదలకు అండగా రాచూరి ఫౌండేషన్



కంకిపాడు: పేదలకు అండగా రాచూరి ఫౌండేషన్ నిలుస్తుందని ఫౌండేషన్ చైర్మన్ రాచూరి చిరంజీవి అన్నారు. కంకిపాడుకు చెందిన సన్నేళ్ల మల్లయ్య అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. బాధిత కుటుంబాన్ని ఆదివారం ఫౌండేషన్ ప్రతినిధులు పరామర్శించి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కంకిపాటి రమేష్, బొజ్జా సోమేశ్వరరావు, బాకీ చంటి, మల్లమ్మ, బోడెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించండి

వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వంశీమోహన్

విజయవాడరూరల్: అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని మరోసారి నిండు మనసుతో ఆశీర్వదించాలని వైఎస్సార్ సీపీ గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నున్న, పాతపాడు, పి.నైనవరం, అంబాపురం గ్రామాల్లో వంశీమోహన్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలన్ని నెరవేరుస్తామన్నారు. విద్య, వైద్య రంగాల్లో నూతన ఒరవడులు తీసుకొచ్చిన సీఎం వైఎస్ జగన్ పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేసిన ఘనత ఆయనకే సొంతమన్నారు.

20 ఏళ్లుగా ప్రజా సేవ..

గన్నవరం నియోజకవర్గంలో గత 20 సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తూ నిత్యం అందుబాటులో ఉంటున్న తనకు ఫ్యాను గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు గ్రామాల్లో యువకులు బైక్ ర్యాలీ, రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు. జిందాబాద్ జగన్, జై జై వంశీ అంటూ నినాదాలు చేశారు. మహిళలు వంశీమోహన్ విజయాన్ని కాంక్షిస్తూ హారతులు పట్టి స్వాగతం పలికారు. ఎర్రటి ఎండని సైతం లెక్క చేయకుండా గ్రామాల్లోని పార్టీ

మోసం చేయడానికి చంద్రబాబు సిద్ధం

రామవరప్పాడు: అమలు సాధ్యం కానీ హామీలతో రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయడానికి చంద్రబాబు సిద్ధమయ్యారని గన్నవరం ఎమ్మెల్యే అభ్యర్థి వల్లభనేని వంశీమోహన్ అన్నారు. విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడు గ్రామాల్లో ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి వంశీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపూడి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో వంశీకి అపూర్వ స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారం నిమిత్తం ఏర్పాటు చేసిన భారీ ర్యాలీలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు. సీఎంగా మరలా జగనన్న, హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా వంశీమోహన్ విజయం సాధిస్తారని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వంశీమోహన్ సతీమణి పంకజశ్రీ మహిళలతో కలిసి ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలువురు మహిళలు వంశీకి మంగళ హారతులిచ్చారు.



నున్నలో ప్రచారంలో భాగంగా చిన్నారిని ముద్దాడుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి వంశీమోహన్



రామవరప్పాడులో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి వంశీమోహన్

కార్యకర్తలు వంశీమోహన్ రాక కోసం గంటలు తరబడి ఎదురుచూడటం, తీన్‌మార్‌తో డప్పులతో వాయిద్యాలు చేస్తూ ఆయన రాకతో ఆనందోత్సాహాలతో టపాసులు పేల్చి ఊరేగింపులు చేసుకున్నారు. పి.నైనవరం, అంబాపురం గ్రామంలో ముస్లింలు, గ్రామస్తులు గజమాలలతో ఘనస్వాగతం పలికారు. దావు సాంబశివరావును పరామర్శించారు. అంబాపురంలో మహిళలు గుమ్మడి కాయలతో దిష్టి తీసి పూలదండలు వేసి స్వాగతం పలికారు. కోటకట్ట సెంటర్‌లో వంశీమోహన్, నాయకులు టీ సేవించి, సేదతీరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్య విభాగం మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభారత్‌రెడ్డి, సర్పంచ్‌లు కాటూరి సరళ, దేవగిరి సుజాత, బొట్టుసోమయ్య, ఎంపీపీ చెన్ను ప్రసన్న కుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు, మండల వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ నాగిరెడ్డి, నున్న గ్రామ పార్టీ కన్వీనర్ పోలారెడ్డి చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ కలకోటి బ్రహ్మానందరెడ్డి, దండు సుబ్రహ్మణ్యం రాజు, మండల పార్టీ అధ్యక్షుడు శీలం రంగారావు, కన్వీనర్ దేవగిరి ఓంకార్‌రెడ్డి, కలపాల అబ్రహాం, కన్వీనర్లు దావు వెంకటేశ్వరరావు, నల్లమోతు చంద్రశేఖర్, తోడేటి బెంజిమెన్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్‌వీఆర్, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథి పరిపాలనకే మళ్లీ పట్టం

రామవరప్పాడులో వంశీమోహన్ మాట్లాడుతూ.. చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోను రాష్ట్ర ప్రజలు ఎవ్వరూ నమ్మడం లేదన్నారు. 99 శాతం హామీలు అమలు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే మళ్లీ పట్టం కట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. గత టీడీపీ పాలనలో అణిచివేతకు గురైన పేద, బడుగు, బలహీన వర్గాలు నేడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో తలెత్తుకుని గౌరవంగా జీవిస్తున్నారన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగిస్తుంటే చూసి ఓర్వలేక చంద్రబాబు, పవన్ కల్యాణ్ అడ్డంకులు సృష్టిస్తున్నారని చెప్పారు. పండుటాకులకు ఒకటో తేదీన పింఛన్ అందకుండా చేసి చంద్రబాబు రాక్షస ఆనందం పొందుతున్నాడన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గన్నవరం ఎమ్మెల్యే, మచిలీపట్నం పార్లమెంట్ స్థానాలను అఖండ మెజార్టీతో గెలిపించాలని వంశీ కోరారు. కార్యక్రమంలో గొల్లపూడి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు డాక్టర్ గోసుల శివభరత్ రెడ్డి, ఎంపీపీ చెన్ను ప్రసన్నకుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజు, సర్పంచ్ వరి శ్రీదేవి, మాజీ సర్పంచ్ కొమ్మా సుబ్బమ్మ, సొసైటీ చైర్మన్ సాదం వెంకటేశ్వరరావు, కొమ్మా దీప్తి, పిన్నిబోయిన రవికుమార్, నియోజకవర్గ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

ప్రజల నమ్మకం జగనన్న

- ప్రజలను మోసగించేది చంద్రబాబు
- పోరంకి అభివృద్ధికి కట్టుబడి ఉంటా
- ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్

పెనమలూరు: ప్రజల నమ్మకం జగనన్న.. ప్రజలను మోసం చేసేది చంద్రబాబు అని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ పెనమలూరు నియోజకవర్గ అభ్యర్థి జోగి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం పోరంకి గ్రామంలో మంత్రి జోగి రమేష్ విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మంత్రి జోగి రమేష్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తి స్థాయిలో అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. నవరత్నాల పేరుతో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి జగనన్న ప్రజలకు అండగా నిలిచారని తెలిపారు. ప్రజలకు జగనన్న అంటే పూర్తి నమ్మకం ఉందని, జగనన్నతోనే సామాజిక న్యాయం చేకూరుతుందన్నారు. అయితే చంద్రబాబు అంటే మోసం.. దగా అని జోగి రమేష్ విమర్శించారు. గత 2014 ఎన్నికల్లో చంద్రబాబు ప్రజలకు చేసిన అనేక హామీలు అమలు చేయకుండా మేనిఫెస్టోను చెత్త బుట్టలో వేశాడన్నారు. మరలా ఇప్పుడు ఆచరణ యోగ్యం కాని మేనిఫెస్టోతో ప్రజలకు మోసం చేయటానికి చంద్రబాబు ముందుకు రావటంతో ప్రజలను దగా చేయటానికి సిద్ధపడ్డాడని ఆరోపించారు. కూటమిలో ఉన్న బీజేపీనే చంద్రబాబు మేనిఫెస్టోను నమ్మటం లేదని చెప్పటం చంద్రబాబు నిజ స్వరూపాన్ని బట్టబయలు చేసిందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో ప్రజలు జగనన్నకు పట్టం కడితే రానున్న ఐదేళ్లు ప్రజలు ఆనందంగా జీవించవచ్చని చెప్పారు.

పోరంకి అభివృద్ధికి కట్టుబడి ఉంటా..

పోరంకి గ్రామాభివృద్ధికి తాను కట్టుబడి ఉంటానని జోగి రమేష్ అన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాక ముందు పోరంకిలో జరిగిన అభివృద్ధి.. తాము అధికారంలోకి వచ్చిన తరువాత చేసిన



పోరంకిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగి రమేష్

అభివృద్ధి గ్రామస్తులు గుర్తించాలన్నారు. ప్రభునగర్, మహాలక్ష్మినగర్, బీజేఆర్‌నగర్, లక్ష్మీపురం, విష్ణుపురం, సీతాపురం, నారాయణపురం కాలనీ, ఎస్టీ కాలనీ, దళితవాడలు... గ్రామంలో ఇలా అనేక కాలనీల్లో అభివృద్ధి పనులు చేసింది వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే అని అన్నారు. టీడీపీ పాలనలో ఈ కాలనీల్లో ఏమి అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. పోరంకిలో దాదాపు రూ.15 కోట్ల అభివృద్ధి చేసిన ఘనత తమకే దక్కిందన్నారు. గ్రామంలో రోడ్లు, డ్రెయినేజీలు, మౌలిక వసతులు కల్పించింది వైఎస్సార్ సీపీనేనని, వచ్చే ఐదేళ్లలో రాజకీయాలకు అతీతంగా గ్రామాభివృద్ధికి తాను శ్రమిస్తానన్నారు. డీబీటీ, నాన్ డీబీటీ కింద గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పారు. కేంద్ర మంత్రిగా సుజనాచౌదరి ఉన్న కాలంలో బోడె ప్రసాద్ శంకుస్థాపన చేసి వదిలేసిన ఉడా పార్కు అభివృద్ధి తమ ప్రభుత్వమే చేసిందన్నారు. కార్యక్రమంలో జోగి శకుంతలదేవి, మాజీ ఎంపీపీ బొర్రా కనకదుర్గ, నేతలు బొర్రాకృష్ణ, మున్నంగి అర్జున్‌రెడ్డి, పి.రాఘవరావు, అద్దేపల్లి చందు, పచ్చిగళ్ల నాగరాజు, కుందేటి శివరామకృష్ణ, మేడిశెట్టి శివశంకర్, బొర్రా శివాజీ, గట్టు శ్రీనివాసరావు, ముప్పాళ్ల వెంకటేశ్వరరావు, దేవినేని పున్నయ్య చౌదరి, బొర్రా రమణయ్య, సముద్రాల మోహన్‌రావు, జీవన్, వీరబాబు, బందెల రాజు, బొర్రా శ్రీనివాసరావు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

గండిగుంటలో హోరెత్తిన ప్రచారం

ఉయ్యూరు: మండలంలోని గండిగుంట గ్రామంలో వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం హోరెత్తింది. వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని అభ్యర్థిస్తూ శనివారం రాత్రి, ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ పెనమలూరు అభ్యర్థి జోగి రమేష్ ప్రచారం సాగిస్తూ ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ సెంటరులో మేమంతా సిద్ధం సభ నిర్వహించి పార్టీ శ్రేణులను ఉత్తేజపరిచారు. మంత్రి జోగి రమేష్ ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. అన్ని



వర్గాలూ ప్రచారానికి ఘన స్వాగతం పలికాయి. ప్రచారంలో ఏఎంసీ చైర్మన్ వల్లభనేని వెంకటేశ్వరరావు, సర్పంచ్ గెత్తం అనుపమ, ఎంపీటీసీ బందెల శ్రీనివాసరావు, గుండె పోతురాజు, నాయకులు గొల్లపూడి వేణు, గెత్తం విజయ్‌కుమార్,నందం జోగేశ్వరరావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్



ఓటు హక్కు వినియోగించుకుంటున్న ఓటర్లు



ఆర్వో సమక్షంలో సీల్ వేసిన బ్యాలెట్ బాక్స్‌లు

పెనమలూరు: పెనమలూరు నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ రెండో రోజైన ఆదివారం ప్రశాంతంగా కొనసాగింది. పెనమలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఆదివారం ఎన్నికల విధుల్లో ఉన్న ఇతర పోలింగ్ సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు అవకాశం కల్పించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరిగింది. మొత్తం 819 ఓట్లు ఉండగా 719 ఓట్లు పోల్ అయ్యాయని రిటర్నింగ్ అధికారి డి.రాజు తెలిపారు. ఎండ తీవ్రంగా ఉన్నా ఓటర్లు తరలివచ్చి ఓట్లు వేశారు. ఉదయం మందకొడిగా ఓట్లు పోల్ అయినా సాయంత్రం పోలింగ్ శాతం పెరిగింది. ఓట్లు వేసే సమయంలో ఓటర్లకు సందేహాలు తలెత్తగా అధికారులు ఓటింగ్ చేసే విధానం, నిబంధనలు వివరించారు. సోమవారం అత్యవసర సర్వీసులో ఉన్న సిబ్బంది, పోలీసులు, ఇతర సిబ్బంది మొత్తం 419 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేయటానికి అవకాశం కల్పించామని ఆర్వో రాజు తెలిపారు.

82.46 శాతం పోస్టల్ బ్యాలెట్ల ఓటింగ్

గన్నవరం: స్థానిక జెడ్పీ బాలురోన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోలింగ్ స్టాఫ్(ఓపీఓలు) పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికల డ్యూటీలో ఉన్న సచివాలయం, అంగన్‌వాడీ, పీఏసీఎస్‌లు, జలవనరుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో పాల్గొన్నారు. తొలుత నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గీతాంజలిశర్మ పర్యవేక్షణలో అత్యంత కట్టుదిట్టమైన భద్రత మధ్య ఉదయం ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సాయంత్రం ముగిసింది. నియోజకవర్గ వ్యాప్తంగా 730 మంది ఓపీఓలకుగాను 602 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. మొత్తం 82.46 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. అనంతరం ఆర్వో సమక్షంలో పోస్టల్ బ్యాలెట్ బాక్స్‌లకు సీల్ వేసి భద్రపరిచారు. రెండు రోజులుగా జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో 1,290 మంది ఉద్యోగులు, సిబ్బందికి 901 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని ఆర్వో చెప్పారు. మిగిలిన వారు ఈ నెల 7లోపు పోస్టల్ బ్యాలెట్లను వినియోగించుకోవాలని సూచించారు. ఏఆర్వో పవన్‌కుమార్, ఉంగుటూరు తహసీల్దార్ జేవీ సుబ్బారావు, డీటీలు షఫీకుమార్, శ్రీలత, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాముకాటుకు గురై యువకుడి మృతి

కంకిపాడు: పాముకాటుకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటనపై స్థానిక పోలీసుస్టేషన్‌లో ఆదివారం కేసు నమోదైంది. ఎస్ఐ డి.సందీప్ తెలిపిన కథనం మేరకు.. మండలంలోని కోలవెన్ను గ్రామానికి చెందిన ముగడ గంగులు కుటుంబం జీవిస్తోంది. వ్యవసాయ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. గంగులుకు కుమారుడు, కుమార్తె సంతానం కలరు. కుమారుడు లోకేష్(17) ఉయ్యూరులోని ఓ ప్రైవేటు కాలేజ్‌లో ఇంటర్ విద్యనభ్యసించాడు. సెలవులు కావటంతో ఇంటివద్దే ఉంటున్నాడు.

ఈ నెల 4న గంగులు తన భార్యతో కలిసి పొలం పనులకు వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో లోకేష్ తన తండ్రికి ఫోన్ చేసి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని పాము కాటు వేసిందని చెప్పాడు. వెంటనే గంగులు ఇంటికీ వచ్చి లోకేష్‌ను వైద్యం నిమిత్తం కంకిపాడు సీహెచ్‌సీకి తీసుకొచ్చాడు. మెరుగైన వైద్యం నిమిత్తం అనంతరం విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తెల్లవారుజామున లోకేష్ మృతి చెందాడు. ఆస్పత్రి వర్గాల సమాచారంతో కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సందీప్ తెలిపారు. తహసీల్దార్ జేవీ సుబ్బారావు, డీటీలు షఫీకుమార్, శ్రీలత, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటెయ్యండి



కంకిపాడులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు




పోరంకిలో ప్రచారం చేస్తున్న మాజీ ఎంపీపీ బొర్రా కనకదుర్గ తదితరులు

కంకిపాడు: అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి ఓటెయ్యాలని జేసీఎస్ చైర్మన్ రాచూరి చిరంజీవి కోరారు. మండల కేంద్రమైన కంకిపాడులోని పలు వార్డుల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి సింహాద్రి చంద్రశేఖరరావు, పెనమలూరు అసెంబ్లీ స్థానానికి జోగి రమేష్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ ఓట్లు అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ప్రతి ఇంటికీ మేలు చేకూర్చటం ఒక్క జగన్ వల్లే సాధ్యమైందన్నారు. మంచి జరిగిందని భావిస్తేనే ఓటు వేయాలన్న దమ్మున్న నాయకుడు జగన్ అని అన్నారు. వైఎస్సార్ సీపీకి, ముఖ్యమంత్రి జగన్‌కు బాసటగా నిలవాలని, రెండో ఓట్లూ ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు వడ్డాది లీల, చిట్టూరి కోటయ్యబాబు, సీహెచ్‌సీ చైర్మన్ మేదండ్రావు కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే మహిళా సాధికారత

పెనమలూరు: జగనన్నతోనే మహిళా సాధికారత సాధ్యమని పెనమలూరు మాజీ ఎంపీపీ బొర్రా కనకదుర్గ తెలిపారు. ఆమె ఆదివారం పోరంకిలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా కనకదుర్గ మాట్లాడుతూ.. గతంలో ఏ నాయకుడు మహిళలకు చేయని న్యాయం కేవలం జగనన్న మాత్రమే చేస్తున్నారన్నారు. నేడు సంక్షేమ పథకాలతో పాటు ఇళ్ల స్థలాలు, ఉపాధి అవకాశాలు మహిళలకే అందిస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ప్రతి మహిళ జగనన్నకు అండగా నిలవాలన్నారు. మహిళల భద్రతకు దిశ చట్టం అమలు చేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీట్ పరీక్ష



పెనమలూరు: వైద్య విద్యలో ప్రవేశానికి నేషనల్ ఎలిజిబులిటీకం ఎంట్రన్స్ టెస్టు (నీట్) ఆఫ్‌లైన్ పరీక్ష ఆదివారం ప్రశాంతంగా నిర్వహించామని పరీక్ష కో ఆర్డినేటర్ బర్నబస్ తెలిపారు. ఆయన వివరాలు తెలుపుతూ నీట్ అండర్ గ్రాడ్యుయేట్(యూజీ) 2024 పరీక్ష ఆదివారం ఉమ్మడి కృష్ణా జిల్లాలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జరిపామన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని 26 పరీక్ష కేంద్రాల్లో 15 వేల మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావల్సి ఉండగా 13,800 మంది అంటే 92 శాతం మంది పరీక్ష రాశారని తెలిపారు. పరీక్ష మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు నిర్వహించామన్నారు. విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు గుర్తింపు కార్డు తమ వెంట తీసుకురావటంతో తనిఖీ చేశారు. 34 మంది అబ్జర్వర్లు పర్యవేక్షించారు. విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పరీక్ష కేంద్రాల వద్దకు వచ్చారు. ఎండ తీవ్రతతో విద్యార్థులు, తల్లిదండ్రులు చాలా ఇబ్బంది పడ్డారు.

వంశీ, సింహాద్రికి మద్దతుగా ప్రచారం

గన్నవరం: వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌కు మద్దతుగా ఆదివారం స్థానిక శ్రీనగర్‌కాలనీలో ఆ పార్టీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మన్నే సుందరరావు ఆధ్వర్యంలో జెడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్‌రాణి, ఎంపీటీసీ తిపిరినేని బాబీ, వార్డు సభ్యులు కడియాల సురేష్, కొడాలి లక్ష్మీప్రసాద్, పలువురు నేతలు గడప గడపకు వెళ్లి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు మద్దతు కోరారు. పార్టీ నేతలు బత్తుల ఆశరేఖ, సూరెడ్డి మణిమ్మ, కడియాల హనుమంతరావు, ఎంవీఆర్ తదితరులు పాల్గొన్నారు. స్థానిక రాయ్ నగర్, సొసైటీపేటలో సచివాలయ కన్వీనర్ పాగోలు సురేష్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓట్లువేసి వంశీమోహన్‌ను, సింహాద్రిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ బీసీ విభాగం రాష్ట్ర కార్యదర్శి జలసూత్రం రామ్మోహన్‌రావు, పార్టీ నేతలు సూరగాని సత్యం, దొండపాటి రమేష్, మట్టా విజయలక్ష్మి పాల్గొన్నారు. స్థానిక మదర్‌థెరిస్సా కాలనీలో పలువురు వార్డు సభ్యులు వడ్డాది దుర్గ, పడమట నాగరాణి, సగ్గుర్తి చంద్రిక, లుక్కా ప్రసాద్, చిమట శ్రీను, తాడిశెట్టి మాధవీ, వైఎస్సార్‌సీపీ నేతలు వంశీకి మద్దతుగా ప్రచారం చేశారు.



శ్రీనగర్‌కాలనీలో ప్రచారం చేస్తున్న నాయకులు

సీఎం జగన్ పాలనకు అడుగడుగునా నీరాజనాలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలపై అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. బాపులపాడు మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వీరవల్లిలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ కోడెబోయిన బాబి, బొమ్ములూరులో పీఏసీఎస్ మాజీ చైర్మన్ యర్రంశెట్టి రామాంజనేయులు నేతృత్వంలోనూ, బాపులపాడులో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు నక్కా గాంధీ, ఎంపీపీ యర్రగొర్ల నగేష్, జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, సర్పంచ్ సరిపల్లి కమలాభాయి, కె.సీతారామపురంలో పార్టీ బీసీ నాయకుడు చెన్నుబోయిన శివయ్య నేతృత్వంలో ప్రచారం నిర్వహించారు. మడిచర్లలో పార్టీ నాయకుడు చెరుకూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, గన్నవరం ఎమ్మెల్యేగా వల్లభనేని వంశీని గెలుపించుకునేందుకు ఫ్యాను గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. ఇంగ్లిష్ మీడియంలో విద్యా బోధన, జగనన్న విద్యా కానుక, అమ్మ ఒడి, డిజిటల్ క్లాస్ రూమ్‌లు, ఆధునిక ట్యాబ్‌లు, టాయిలెట్లు వంటి సౌకర్యాలు పేద విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. సొంతిల్లు లేని నిరుపేదల కోసం కొత్త ఊళ్లు నిర్మిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి లబ్ధిదారులు అండగా ఉండాలని కోరారు.



వీరవల్లిలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

పలు గ్రామాల్లో ముమ్మర ప్రచారం

గన్నవరంరూరల్: మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వైఎస్సార్ సీపీ విజయాన్ని ఆకాంక్షిస్తూ పార్టీ శ్రేణులు ముమ్మర ప్రచారం నిర్వహించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు, ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ వల్లభనేని వంశీమోహన్‌కు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఘన విజయం చేకూర్చాలని పార్టీ శ్రేణులు ప్రచారం నిర్వహించారు. సూరంపల్లిలో గ్రామ కన్వీనర్ కందిమళ్ళ శ్రీనివాసరావు, పీఏసీఎస్ చైర్మన్ తుల్లిమిల్లి ఏడుకొండలు, వ్యవసాయ సలహామండలి మండల డైరెక్టర్ పామర్తి మాధవరావు ఆధ్వర్యంలో స్థానిక బీసీ ఏరియాలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పెత్తందారులు పేదలపై అధికారం చలాయించాలని ముందుకు వస్తున్నారని వారికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని ప్రచారం చేశారు. పార్టీ నాయకులు భూక్య కోటేశ్వరరావు, తోట నవీన్ కుమార్, రాయల మహేంద్ర, పార్టీ నాయకులు పాల్గొన్నారు. ముస్తాబాదలో మండల జేసీఎస్ కన్వీనర్ కైలే శివకుమార్, ఎంపీటీసీ సభ్యురాలు షేక్ మున్ని, పార్టీ నాయకులు బొమ్మారెడ్డి వెంకట నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ నాయకులు, సచివాలయం కన్వీనర్లు పాల్గొన్నారు.

దుర్గమ్మకు నృత్య నీరాజనం

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మకు పలువురు నృత్య కారులు నృత్య నీరాజనాలను అర్పించారు. ఆదివారం ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ సన్నిధిలో గుంటూరు జిల్లా పెదకాకానికి చెందిన కళ్యాణి డ్యాన్స్ అకాడమీకి చెందిన చిన్నారులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. సాయంత్రం అమ్మవారికి పంచహారతుల సేవ అనంతరం పలు కీర్తనలతో నృత్య ప్రదర్శన ఇచ్చారు.